డీఎస్పీ బాధ్యతల స్వీకరణ

మెట్‌పల్లి, ఫిబ్రవరి15: మెట్‌పల్లి డీఎస్పీగా ఉమామహేశ్వరరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన రవీందర్‌రెడ్డి డీజీపీ కార్యాలయానికి బదిలీకాగా ఆయన స్థానంలో సైబర్ క్రైమ్ డీఎస్పీగా పనిచేసిన ఉమామహేశ్వరరావు నియమితులయ్యారు. డీఎస్పీకి సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు.

విధుల్లో చేరిన ఎంపీడీవో

రాయికల్, ఫిబ్రవరి 15 : రాయికల్ ఎంపీడీ చిరంజీవి గురువారం విధుల్లో చేరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓగా పనిచేసిన చిరంజీవి పార్లమెంట్ ఎన్నికల బదిలీల్లో భాగంగా రాయికల్‌కు రాగా ఇక్కడ పనిచేసిన సంతోష్ కుమార్ నిజామాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. చిరంజీవికి ఎంపీపీ సంధ్యారాణి, జడ్పీటీసీ అశ్విని, ఎంపీటీసీలు, కారోబార్లు, పంచాయతీ కార్యదర్శులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 15 : ఇబ్రహీంపట్నం ఎంపీడీవోగా రాజేందర్‌రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీవో ప్రభు కరీంనగర్ జిల్లా కొత్తపెల్లి మండలానికి బదిలీపై వెళ్లగా రాజన్న సిరిసిల్లా జిల్లా నుంచి రాజేందర్ రెడ్డి ఇబ్రహీంపట్నంకు వచ్చారు. ఎంపీవో కృపాకర్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఎంపీడీవోను సత్కరించారు.

ఏఎంసీ పాలకవర్గం రద్దు

పెగడపల్లి, ఫిబ్రవరి 15: పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్‌పర్సన్ నిర్మల, వైస్ చైర్మన్ రాజు ఆంజనేయులుతో పాటు, 16 మంది డైరెక్టర్లను పాలకవర్గం నుంచి తొలగిస్తున్నట్లు మార్కెటింగ్ శాఖ రాష్ట్ర కార్యదర్శి జీవో 92 ద్వారా తెలియజేశారు.

అల్పాహారం పంపిణీ

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 15 : కోరుట్ల ప్రభుత్వ దవాఖానలో లయన్స్ క్లబ్ కోరుట్ల, కోటి నవదుర్గ ఆధ్వర్యంలో గురువారం చంద్రప్రకాశ్-కవిత దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అల్పాహారాన్ని పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు చంద్రమోహన్ మాట్లాడుతూ దవాఖాన ఆవరణలో ప్రతిరోజూ 150 మందికి అల్పాహారం అందిస్తున్నామన్నారు. సూపరింటెండెంట్ సునీత, క్లబ్ ప్రతినిధులు మహేందర్, కృష్ణప్రసాద్, ప్రవీణ్, కిశోర్, ప్రవీణ్‌కుమార్, ఉషాకిరణ్, శోభ, ప్రేమలత, శ్రీనివాస్, ధనుంజయ్, రాంనారాయణ, శంకర్ ఉన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

పెగడపల్లి: రాజరాంపల్లి తండాలో సేవాలాల్ జయంతి నిర్వహిస్తున్న గిరిజనులు

మల్లాపూర్, ఫిబ్రవరి 15: వేంపల్లి, సిరిపూర్ గ్రామాల్లో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. వేంపల్లిలో తహసీల్దార్ వీర్‌సింగ్ ప్రత్యేక పూజలు చేశారు. సిరిపూర్‌లో ఆలయ నిర్మాణానికి బద్దం శేఖర్‌రెడ్డి రూ. 5 వేలు సంఘసభ్యులకు అందజేశారు. ఎంపీటీసీ భూమి, మాజీ సర్పంచులు గోవింద్, శంకర్, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాయికల్, ఫిబ్రవరి 15 : ఆల్యా నాయక్ తండాలో గురువారం గిరిజనులు సేవాలాల్ 285వ జయంతి వేడుకల్లో భాగంగా భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి, అన్నదానం చేశారు.కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యాసురేందర్ నాయక్, వైస్ ఎంపీపీ మహేశ్వరరావు, తహసీల్దార్ ఖయ్యూమ్, ఎంపీడీవో చిరంజీవి, పంచాయతీ రాజ్ ఏఈ ప్రసాద్, సూపరిండెంట్ వేణు పాల్గొన్నారు.

పెగడపల్లి, ఫిబ్రవరి 15: పెగడపల్లి మండలంలో గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. రాజరాంపల్లి, ఏడుమోటలపల్లి, మద్దులపల్లి గిరిజన తండాల్లో సేవాలాల్ చిత్ర పటానికి పూజలు నిర్వహించడంతో పాటు, వీధుల్లో శోభాయాత్ర చేపట్టారు. నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, ఫిబ్రవరి 15 : గంగారాంతాండాలో సేవాలాల్ జయంతి ఘనంగా నిర్వహించారు. తాజామాజీ సర్పంచ్ బొజ్జ నాయక్, కుల పెద్దలు తదితరులున్నారు.

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 15: మెట్‌పల్లి మండలం అల్లూరి సీతారామరాజు(ఏఎస్సార్) తండాలో బంజారాల కులదైవమైన సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ ఆలయంలో గిరిజనులు ప్రత్యేక పూజలు జరిపారు. బంజారా మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేశారు. గ్రామపెద్దలు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 15 : పట్టణంలోని బంజారా కాలనీలో సేవాలాల్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించి గిరిజన జాతికి చేసిన సేవలను కొనియాడారు. భారతీయ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రఘు, నాయకులు సురేందర్, పూల్‌సీ, జీజీ నాయక్, వెంకట్‌రాములు, లక్ష్మణ్, శంకర్, లింబాబాయ్, రాజుబాయ్, శారద, సుపన, రూప, మమత, నర్సిబాయి పాల్గొన్నారు.

రాయికల్: భోగ్ బండార్‌లో పాల్గొన్న గిరిజనులు , అధికారులు



ఇబ్రహీంపట్నం: వర్షకొండలో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న ప్రత్యేకాధికారి ప్రసాద్

ముగిసిన ప్రత్యేక పారిశుధ్య పనులు

మల్లాపూర్, ఫిబ్రవరి 15: మండలంలో ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశ్యుధ్య కార్యక్రమాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా పారిశ్యుధ్య కార్మికులను ఆయా గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో సన్మానించారు. తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, ఎంపీవో జగదీశ్, మాజీ జడ్పీటీసీ జలపతిరెడ్డి ఉన్నారు.

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 15 : కోరుట్లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించి, సహపంక్తి భోజనాలు చేశారు. ప్రత్యేకాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మారుతీనగర్, ఫిబ్రవరి15: మెట్‌పల్లిని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ కోరారు. గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య పనులను పరిశీలించి మాట్లాడారు. వీధి లైట్లు రాకపోతే మున్సిపల్ కార్యాలయంలో ఎలక్ట్రిషియన్‌కు తెలియజేయాలని సూచించారు. ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, సిబ్బంది ముజీబ్, నిజామొద్దీన్,నరేశ్, అశోక్ న్నారు.

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 15 : మండలంలోని వర్షకొండ, ఎర్దండి గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య ముగింపు కార్యక్రమాల్లో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి, తహసీల్దార్ ప్రసాద్ కార్మికులకు సన్మానించారు. ఇక్కడ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెంకట్, మాజీ ఉపసర్పంచ్ శేఖర్, పంచాయతీ కార్యదర్శులు రాకేశ్, మనోజ్, నాయకులు గంగాధర్, తుకారాం, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, ఫిబ్రవరి 15 : మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి ప్రతాప్‌సింగ్ సూచించారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల ముగింపు సందర్భంగా గురువారం గ్రామసభలు నిర్వహించారు. కొడిమ్యాల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన యువతకు అవగాహన కల్పించారు. అలాగే నమిలకొండలో ఎంపీడీవో స్వరూప, శ్రీరాములపల్లిలో తహసీల్దార్ రాజమణి, నల్లగొండలో పశువైద్యాధికారి ప్రసాద్ పాల్గొని యువతకు అవగాహన కల్పించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించారు.

పెగడపల్లి, ఫిబ్రవరి 15: పెగడపల్లిని ప్లాస్టిక్ రహిత మండలంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి కోరారు. గురువారం పెగడపల్లి గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక పారిశుధ్య పనులు ముగింపు సందర్భంగా మండలంలోని అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో మహేందర్, ఏఈ శంషేర్‌అలీ, హరిబాబు, కీర్తన, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏలు, వైద్య, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

మల్లాపూర్: పారిశ్యుధ్య కార్మికులను సన్మానిస్తున్న తహసీల్దార్ వీర్‌సింగ్

క్షయ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

- జిల్లా వైద్యాధికారి శ్రీధర్

మల్లాపూర్, ఫిబ్రవరి 15: క్షయ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి శ్రీధర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టీబీ ముక్త్ గ్రామపంచాయతీ కార్యక్రమంలో భాగంగా గురువారం హుస్సేన్‌నగర్‌ను సిబ్బందితో కలిసి సందర్శించి మాట్లాడారు. ప్రజలకు క్షయ పరీక్షలను ఎప్పటికప్పుడు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఇక్కడ టీబీ ప్రోగ్రాం జిల్లా అధికారి శ్రీనివాస్, కో-ఆర్డినేటర్ హరీశ్, మండల వైద్యాధికారి వాహిని, సీహెచ్‌వో రామ్మోహన్, సూపర్‌వైజర్లు ఇందిర, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్షయ రహిత గ్రామంగా చౌలమద్ది!

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 15: క్షయ రహిత గ్రామ ప్రతిపాదనలో మెట్‌పల్లి మండలం చౌలమద్దిని ఎంపిక చేసినట్లు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. శ్రీధర్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టీబీ ముక్త్ గ్రామపంచాయతీ కార్యక్రమంలో భాగంగా గురువారం చౌలమద్ది గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షయ పరీక్షలు ఎక్కువగా చేసి, వ్యాధి నిర్ధారణ తక్కువగా ఉన్న గ్రామాలను క్షయ రహిత గ్రామాల ఎంపిక కోసం ప్రతిపాదిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ జాబితాలో చౌలమద్దిని ప్రతిపాదించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డా. శ్రీనివాస్, టీబీ జిల్లా సమన్వయకర్త హరీశ్, మండల వైద్యాధికారి డా. అంజిత్ రెడ్డి, టీబీ సూపర్‌వైజర్లు రియాజ్, ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, పీహెచ్‌సీ సిబ్బంది, సూపర్‌వైజర్లు, ఏఎన్ ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గోదావరిలో మృతదేహం

- మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మ్యాదరిపేటకు చెందిన కమల్‌గౌడ్‌గా నిర్ధారణ

వెల్గటూర్, ఫిబ్రవరి 15 : కోటిలింగాల పుష్కరఘాట్ వద్ద మృతదేహం కనిపించంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పోలీసులు చేరుకుని అక్కడే రెండు రోజుల నుంచి నిలిపిన వైట్ స్కూటీ ఆధారంగా వివరాలు సేకరించారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని మ్యాదరిపేటకు చెందిన బత్తిని కమల్ గౌడ్(28)గా నిర్ధారణ కావడంతో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం ... కమల్ గౌడ్ హైదరాబాద్‌లో డాటా ఎంట్రీ ఉద్యోగం వచ్చిందని చెప్పి ఇంట్లో నుంచి రూ.70 వేలు, బంధువు దగ్గర రూ. 44,500 తీసుకుని ఈ నెల 13న ఇంటి నుంచి వెళ్లాడు. అదే రోజు రాత్రి 7. 43 గంటలకు వరుసకు అల్లుడైన ఆకుల పవన్‌కు ఫోన్ చేసి తన డబ్బులు హ్యాకయ్యాయని తెలిపాడు. డబ్బులు మొత్తం అయిపోవడంతో ఇంటికి ఎలా వెళ్లాలని మనస్తాపంతో గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి బత్తిని మల్లేశ్ గౌడ్ ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఉమాసాగర్ తెలిపారు.

సూరమ్మ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయాలి

-అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

కథలాపూర్, ఫిబ్రవరి 15 : అసెంబ్లీ సమావేశంలో కథలాపూర్ మండలం రాళ్లవాగు, సూరమ్మ చెరువు ప్రాజెక్టు గురించి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ ప్రస్తావించారు. నిజామాబాద్ జిల్లా పరిధిలో రాళ్లవాగు ఉండగా జగిత్యాల జిల్లా పరిధిలో కాలువలు ఉన్నాయని తెలిపారు. కాలువల మరమ్మతులను నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎల్లంపల్లి ఎత్తిపోతల నీళ్లు కలికోట సూరమ్మ ప్రాజెక్టులోకి వచ్చేలా నిధులు చూడాలని విన్నవించారు. సూరమ్మ చెరువు నుంచి కుడి, ఎడమ కాలువల నిర్మాణం పూర్తి చేస్తే కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండలాల్లోని 45 వేల ఎకరాలకు నీళ్లు అందుతాయని పేర్కొన్నారు. సాగునీటి సమస్యపై అసెంబ్లీలో విప్ ఆదిశ్రీనివాస్ ప్రస్తావించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రక్తదానం చేసిన స్టేషన్ రైటర్

మారుతీనగర్, ఫిబ్రవరి 15 : కోరుట్ల పట్టణంలోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్న మహిళకు శస్త్రచికిత్సకు రక్తం అవసరం ఉండగా కుటుంబ సభ్యులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు ఉదయ్‌కుమార్‌ను సంప్రదించారు. ఉదయ్‌కుమార్ డీఎస్పీ కార్యాలయ రైటర్ మహేశ్‌ను సంప్రదించగా ఆయన రక్తదానం చేశాడు.

భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ

మారుతీనగర్, ఫిబ్రవరి 15 : మెట్‌పల్లి పట్టణంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 15 రోజుల పాటు నిర్వహించిన ఉచిత శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా 60 మంది భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపుకార్డులు, ఉచిత ఇన్సూరెన్స్, వృత్తి సర్టిఫికెట్లను అధికారులు అలీ, రాజశేఖర్, శిల్ప అందజేశారు.

దరఖాస్తుల స్వీకరణ

కోరుట్ల రూరల్,ఫిబ్రవరి 15 : పట్టణంలోని 15వ వార్డులో ఉచిత విద్యుత్ దరఖాస్తులు విద్యుత్ సిబ్బంది గురువారం తీసుకున్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రజల నుంచి దరఖాస్తు తీసుకొని అర్హులైన వారిని గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు విద్యుత్ అధికారులు పేర్కొన్నారు. కాలనీలో ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. కౌన్సిలర్ కమల, ట్రాన్స్‌కో డీఈ తిరుపతి, ఏడీ అంజన్‌రావు, ఏఈ శ్యామ్ పాల్గొన్నారు.

నర్సన్న సన్నిధిలో భక్తుల రద్దీ

ధర్మపురి, ఫిబ్రవరి 15: ధర్మపురి క్షేత్రంలో గురువారం భక్తుల రద్దీ ఎక్కువైంది. విప్రధాన దేవాలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివార్లను దర్శించుకొని పట్టెనామాలు కోరమీసాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు.

వెంకన్నస్వామి డోలోత్సవం

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 15 : జోగిన్‌పల్లిలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి డోలోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేకపూజలు, నిత్యహోమం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యాచకులు, అనాథలకు దుప్పట్ల పంపిణీ

మెట్‌పల్లి,ఫిబ్రవరి15:పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, ఖాదీ కాంప్లెక్స్ ఆవరణ, ఆలయాలు, వివిధ కూడళ్లలో నిద్రిస్తున్న యాచకులు, అనాథలను గుర్తించి సత్యసాయిసేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ బాస శ్రీనివాస్‌రావు, సభ్యులు శేషశయన, వాసాల శరత్‌చంద్ర, ప్రవీణ్‌కుమార్, సాయిరాం, ఆత్మారాం, రామకృష్ణ, కార్తికేయ, జగదీశ్వర్, శ్రీనివాస్, ఫణీంద్ర పాల్గొన్నారు.

భారతీయ కిసాన్ సంఘ్ సభ్యత్వ నమోదు

మల్లాపూర్, ఫిబ్రవరి 15: కొత్తదాంరాజ్‌పల్లి, పాతదాంరాజ్‌పల్లి, సంగెం-శ్రీరాంపూర్, మల్లాపూర్ గ్రామాల్లో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం భారతీయ కిసాన్ సంఘ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించారు. ఇక్కడ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భూమారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెలు పంపిణీ

యువతికి పుస్టెమట్టెలు అందజేస్తున్న ఆర్ఎంపీ

కోరుట్ల రూరల్,ఫిబ్రవరి 15 : మోహన్‌రావుపేటలోని ఆర్ఎంపీ ప్రభాకర్ కోరుట్లలోని అయ్యప్పగుట్ట ప్రాంతానికి చెందిన చిన్నరాజం-లక్ష్మి దంపతుల కూతురు రాజేశ్వరి వివాహానికి పుస్తె, మట్టెలు, పట్టుచీరను గురువారం అందజేశారు. ఇప్పటి వరకు 68 మందికి పుస్తెమట్టెలు అందజేసినట్లు వారు పేర్కొన్నారు. ఆర్ఎంపీ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

సోమేశ్వరస్వామి దీక్షలు ప్రారంభం

మల్లాపూర్, ఫిబ్రవరి 15: మండల కేంద్రంలోని కనక సోమేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు ప్రభాకర్‌శర్మ ఆధ్వర్యంలో 60 మంది భక్తులు గురువారం అర్ధ మండల శివ దీక్షలు తీసుకున్నారు. ప్రతి ఏటా మహాశివరాత్రి సందర్భంగా భక్తులు సోమేశ్వరస్వామి మండల, అర్ధ మండల శివ దీక్షలను తీసుకోవడం అనవాయితీ.

టీఆర్‌నగర్ విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 15 : జిల్లా కేంద్రంలోని టీఆర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో పొలాస జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాన్వి మహేశ్ తన తండ్రి జ్ఞాపకార్థం మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థులకు ప్లేట్స్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, ఉపాధ్యాయులు జలంధర్, ఆనందరెడ్డి, కుమారస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All
BUILDING FOR SALE
★గోదావరిఖని జిఎం ఆఫీస్ కాలనీ లోని మేయిన్ రోడ్‌కు ఉన్న ఇండిపెండెంట్ డబుల్ బెడ్ రూమ్ గల బిల్డింగ్ అమ్మబడును. మధ్య వర్తులు లేరు. ఇంటి ఓనర్ సెల్ నెంబర్: 7382437207
NTK-317412
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో కోరుట్ల వాసి మృతి

కోరుట్ల రూరల్,ఫిబ్రవరి 15 : పట్టణంలోని రతాల పంపు ప్రాంతానికి చెందిన వనతడుపుల అజయ్(26) హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...వనతడుపుల అజయ్ హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. బుధవారం అర్ధరాత్రి తన మిత్రులు శ్రీపాద సుశాంత్, అందె అజయ్‌తో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా హైదరాబాద్‌లోని మాదాపూర్ ప్రాంతంలో ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీకొన్నారు. ఈ ఘటనలో అజయ్ అక్కడిక్కడే మృతిచెందగా తీవ్రగాయాలైన ఇద్దరిని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

'లక్‌పతి దీదీ'పై శిక్షణ

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 15 : జగిత్యాల రూరల్ మండల సెర్ప్ కార్యాలయంలో జగిత్యాల రూరల్, మేడిపల్లి మండలాల సెర్ప్ సిబ్బంది, వీవోఏలకు గురువారం లక్‌పతి దీదీ కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో మహిళా సంఘాల సభ్యులకు అందిస్తున్న రుణాలు, ఉపాధిపై స్త్రీనిధి జోనల్ మేనేజర్ అనంత కిశోర్ వివరించారు. డీపీఎం విజయ భారతి మాట్లాడుతూ మహిళా సంఘాల ఉత్పత్తులకు సంబంధించి మార్కెటింగ్‌కు ప్లిఫ్‌కార్ట్, జియో మార్ట్‌తో సెర్ప్ ఒప్పందం చేసుకుందన్నారు. కార్యక్రమంలో డీపీఎం వనజ, స్త్రీనిధి రీజినల్ మేనేజర్ ఆనందరావు, జగిత్యాల, మేడిపల్లి మండలాల ఏపీఎంలు గంగాధర్, అశోక్, సీసీలు రత్నాకర్, బి.రవీందర్, శ్రీనివాస్, గంగారాం, రాజు, మరియా, రాజేశ్వరి పాల్గొన్నారు.

సీసీరోడ్ల నిర్మాణానికి భూమి పూజ

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 15 : ఇబ్రహీంపట్నం గోనె కాపు వాడకట్టు సమీపంలో రూ.5 లక్షలతో సీసీరోడ్డు, జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలో రూ.5 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం, గోదూర్‌లో రూ.5లక్షలతో సీసీరోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి గురువారం భూమి పూజ చేశారు. ఈ నిధులు ఈజీఎస్ కింద మంజూరైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెంకట్, ఎంపీటీసీలు రాములు, జలేశ్, నాయకులు గంగాధర్, రాజేశ్, భూమారెడ్డి, రాజరెడ్డి, రాజేశ్, వెంకట్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజ్‌కుమార్, రామరాజ్, రవి, అశోక్, నరేందర్‌రెడ్డి, సునీల్, రాజరెడ్డి, మనోజ్, రాజు, శ్రీనివాస్ ఉన్నారు.

దమ్మన్నపేట రామేశ్వరాలయం కమిటీ

మేడిపల్లి, ఫిబ్రవరి 15 : దమ్మన్నపేట శ్రీరామేశ్వరాలయం కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిలువేరి తిరుపతి, ఉపాధ్యక్షుడిగా నలువాల వెంకటేశ్, ప్రధానకార్యదర్శిగా బండ్ల నరేశ్, సహాయ కార్యదర్శిగా కళ్లెం మోహన్‌రెడ్డి, కోశాధికారిగా గాజుల ప్రతాప్, సాంస్కృతిక కార్యదర్శిగా గాజుల సాంబయ్య, ప్రచార కార్యదర్శిగా గడ్డం అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా మద్దనపెల్లి సాయిరాజ్, ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి, మామిడి రవి, కాచర్ల ధనంజయ్, ఏనుగు శ్రీపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సభ్యులు తొగరి లక్ష్మీపతి, రాచర్ల హన్మాండ్లు, బండ్ల మురళి, బండ్ల గంగాధర్, నిమ్మ రాజ్‌కుమార్, నలువాల భూమయ్య, నలువాల వెంకటేశ్, నిమ్మ మోహన్‌రెడ్డి, గడ్డం రోహిత్, మొనుగూరి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

- ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

మేడిపల్లి, ఫిబ్రవరి 15 : పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఎస్పీ తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్‌హెచ్‌వో, రెస్ట్ రూమ్, లాకప్ రూమ్‌ను పరిశీలించి మాట్లాడారు. డయల్ 100కు కాల్ రాగానే వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సమ